క్లుప్తంగా

టికెట్ ఇస్తే భారీ మెజార్టీతో గెలుస్తా

డీసీసీ అధికార ప్రతినిధి సులోచన



మాట్లాడుతున్న సులోచన

చేవెళ్ల: కాంగ్రెస్ అధిష్టానం చేవెళ్ల ఎమ్మెల్యే టికెట్ కేటాయిస్తే ప్రజా సేవే లక్ష్యంగా పని చేస్తానని డీసీసీ అధికార ప్రతినిధి సులోచన అన్నారు. చేవెళ్లలో గురువారం ఆమె విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏళ్లతరబడి ప్రజలకు మేలు చేసిన పార్టీ ఒక్క కాంగ్రెస్సేనని అన్నారు. ప్రజల్లో ఇప్పటికీ కాంగ్రెస్‌కు చరగని అభిమానం ఉందని కొనియాడారు. 30ఏళ్లకు పైగా కాంగ్రెస్‌లో మహిళా నాయకురాలిగా పలు పదవుల్లో, ప్రజాప్రతినిధిగా పార్టీ నాయకురాలిగా సేవ చేస్తున్నానని తెలిపారు. ఈ సారి చేవెళ్ల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే టికెట్ తనకు కేటాయిస్తే భారీ మెజార్టీతో గెలుస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.

వాలీబాల్ క్రీడాకారుడికి సన్మానం



యశ్వంత్‌ను సన్మానిస్తున్న కొందుర్గు గ్రామస్తులు

కొందుర్గు: తెలంగాణ స్పోర్ట్స్ అకాడమీ తరపున వాలీబాల్ పోటీలకు అర్హత సాధించడంతో గురువారం కొందుర్గు గ్రామస్తులు యశ్వంత్‌ను శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్ మాట్లాడుతూ యశ్వంత్ సాట్‌లో అర్హత సాధించడం మండలానికే గర్వకారణమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సచిన్, యహపాషా, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ ఇసుక ఫిల్టర్లు తొలగించాలని వినతి



తహసీల్దార్ అజీంఅలీకి ఫిర్యాదు చేస్తున్న సర్పంచ్ వీరేశ్

కేశంపేట: చౌలపల్లి గ్రామ శివారులో అక్రమంగా కొనసాగుతున్న కృత్రిమ ఇసుక ఫిల్టర్లను తొలగించాలని సర్పంచ్ గూడ వీరేశ్ అన్నారు. గురువారం తహసీల్దార్ అజీంఅలీకి వినతి పత్రం అందజేశారు. అనంతరం సర్పంచ్ వీరేశ్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గ్రామ శివారులోని వాగులో కృత్రిమ ఇసుక ఫిల్టర్లను ఏర్పాటుచేసుకున్నట్టు తెలిపారు. దీంతో వాగులోని ఇసుకతో పాటు సమీపంలోని భూముల్లో మట్టి ధ్వంసం చేస్తున్నట్టు వారు తహసీల్దార్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఖాజా, శ్రీశైలం, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనాలకు పటిష్టమైన ఏర్పాట్లు

మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్



పెరుమాళ్ల చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ నరేందర్

షాద్‌నగర్: వినాయక నిమర్జనాలకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. గురువారం పట్టణ శివారులోని బొబ్బిలి చెరువు, పెరుమాళ్ల చెరువు వద్ద ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుల నిమర్జనాలకు మున్సిపాలిటీల నుంచి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. బొబ్బిలి చెరువు, పెరుమాళ్ల చెరువుల వద్ద ప్రత్యేక క్రేన్‌లతో పాటు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తున్నట్లు నరేందర్ తెలిపారు. చెరువుల వద్ద పారిశుద్ధ్య పనుల నిర్వహణకు ప్రత్యేకంగా మున్సిపల్ సిబ్బందిని నియమించినట్లు ఆయన పేర్కొన్నారు.

టంగటూరు ఉపసర్పంచ్ మృతి



మంగమ్మ (ఫైల్)

శంకర్‌పల్లి: శంకర్‌పల్లి మండలంలోని టంగటూరు గ్రామ ఉప సర్పంచ్ పసులాది మంగమ్మ గురువారం తెల్లవారు జామున నిద్రలోనే మృతి చెందారు. ఆమె కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతుందని గ్రామస్తులు తెలిపారు. మంగమ్మ మృతదేహానికి పంచాయతీ పాలకవర్గం, నాయకులు నివాళి అర్పించారు.

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత

ఎమ్మెల్యే కాలె యాదయ్య

- కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు
- నాలుగో రోజు పూజలందుకున్న గణనాథులు



చేవెళ్ల: సాయిబాబా గుడిలో ఎమ్మెల్యే కాలె యాదయ్య, తదితరులు

చేవెళ్ల: మండలకేంద్రంలోని పలు పూజాకార్యక్రమాల్లో ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు. చేవెళ్లలోని సాయిబాబా ఆలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ క్రిష్ణ నిర్వహించిన అన్నదానం, పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్, నరేందర్, నర్సింలు, తోట చంద్రశేఖర్, పాపరావు, వెంకటేశ్, గని, మహేశ్, దండు సత్తి, తదితరురలు ఉన్నారు.

శంకర్‌పల్లిలో..

శంకర్‌పల్లి: ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకుంటే మానసిక ప్రశాంతత చేకూరుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. గురువారం శంకర్‌పల్లి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. 14వ వార్డు కౌన్సిలర్ జూలకంటి శ్వేత ఏర్పాటు చేసిన అన్నదానం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నవరాత్రోత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి, జెడ్పీటీసీ గోవిందమ్మ, ఏఎంసీ చైర్మన్ పాపారావు, మాజీ సర్పంచ్ సాత ఆత్మలింగం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దండు రాజేశ్వర్, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వాసుదేవ్‌ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

షాబాద్‌లో..

షాబాద్: వినాయక చవితి నవరాత్రుల్లో భాగంగా గురువారం షాబాద్ మండల పరిధిలోని నాగర్‌గూ డ, అంతిరెడ్డిగూడ, మాచన్‌పల్లి గ్రామల్లో అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాళ్లపల్లి మాజీ ఎంపీటీసీ రమేశ్‌పంతులు మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని కాపాడుకోవడానికి పండుగలను సోదరభావంతో చేసుకోవాలని చెప్పారు.

మొయినాబాద్ రూరల్‌లో..

మొయినాబాద్ రూరల్: గ్రామాల్లో నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవియాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాంతియువజన సంఘం మాజీ అధ్యక్షుడు మల్లేశ్, పాండుగౌడ్, కుమ్మరి విటల్, వెంకటేష్, సతీష్‌గౌడ్, రాజేందర్, పూజారి తదితరులు పాల్గొన్నారు.



శంకర్‌పల్లి: పూజలో ఎమ్మెల్యే కాలె యాదయ్య



షాబాద్: సంకెపల్లిగూడలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, గ్రామస్తులు



మొయినాబాద్‌రూరల్: పూజలో అఖిల భారత యాదవ సంఘం కార్యవర్గ సభ్యులు రవియాదవ్

గ్రామ అభివృద్ధికి కృషి

సర్పంచ్ రాములు

శంకర్‌పల్లి: గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నానని మాసానిగూడ సర్పంచ్ రాములు పేర్కొన్నారు. గురువారం హెచ్‌ఎండీఏ నిధులు రూ. 6లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యమని చెప్పారు. ప్రతీ ఒక్కరు గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలు పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సంజి సత్యయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

షాబాద్‌లో..

షాబాద్: గ్రామాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని షాబాద్ జెడ్పీటీసీ పట్నం అవినాశ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని సర్దార్‌నగర్ గ్రామంలోని శివాలయంలో, ముద్దెంగూడ గ్రామాల్లో సీసీ రోడ్డు పనులకు సర్పంచ్‌లు మునగపాటి స్వరూప, కుర్వ జయమ్మలతో కలిసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజా అవసరాలను బట్టి గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి, అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను దశలవారీగా పరిష్కరిస్తానన్నారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, సర్దార్‌నగర్ మాజీ సర్పంచ్ నర్సింహులు, ముద్దెంగూడ ఉపసర్పంచ్ సామ ప్రతాప్‌రెడ్డి, సహకార సంఘం డైరెక్టర్ నర్సింహులు, గ్రామస్తులు, సుదర్శన్, పాపిరెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ రాములు



షాబాద్: సర్దార్‌నగర్ శివాలయంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న అవినాశ్‌రెడ్డి, సర్పంచ్

మహిళా రిజర్వేషన్ బిల్లు చరిత్రాత్మకం

ఉప సర్పంచ్ కావ్య

చేవెళ్ల: మహిళా రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మక నిర్ణయమని బీజేపీ నాయకురాలు, కందవాడ ఉప సర్పంచ్ కావ్య అన్నారు. గురువారం చేవెళ్లలో ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న బిల్లుకు మోక్షం లభించిందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళలకు కూడా తగిన ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పిన మోదీ దానికి అనుగుణంగానే ఈ బిల్లును తీసుకు వచ్చి అమలు చేయటం హర్షనీయమన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి



చేవెళ్ల: ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీల ఆధ్వర్యంలో రాస్తారోకో

ఎమ్మార్పీఎస్ నాయకుల డిమాండ్

చేవెళ్ల: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలని, లేకపోతే వర్గీకరణ చేయని ద్రోహులుగా బీజేపీ నాయకులు మిగిలిపోతారని ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు భాను ప్రసాద్, ఎంఎస్ఎఫ్ చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జి శంకర్‌రావు, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి శివకుమార్‌లు అన్నారు. గురువారం ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని కోరుతూ చేపట్టిన దీక్షల్లో భాగంగా చేవెళ్లలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. వర్గీకరణ చేపట్టకపోతే దేశ వ్యాప్తంగా బీజేపీని రాజకీయంగా భూస్థాపితం చేసేందుకు సిద్ధమవుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీస్ నాయకులు సీహెచ్ వెంకటయ్య, గూడెం శ్రీనివాస్, మహేందర్, మల్లికార్జున్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

కేశంపేటలో..

కేశంపేట: ఎస్సీ వర్గీకరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టాలని ఏమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార సురేశ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కోరుతూ ఏమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సురేశ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. బిల్లును ప్రవేశపెట్టకుంటే రానున్న ఎన్నికల్లో బీజేపీకి తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్, సిల్వేరు మల్లయ్య, గౌస్, ప్రసాద్, శివ, రోహిత్, నిఖిల్, చరణ్, జనార్దన్, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.



కేశంపేట: ధర్నా నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

‘కొండా’ సేవలు మరువలేనివి



చేవెళ్ల: కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతిలో బీజేపీ, బీజేవైఎం నాయకులు

చేవెళ్ల: స్వాతంత్య్ర సమరయోధుడు, నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి కొండా లక్ష్మణ్‌బాపూజీ అని, అతని సేవలు మరువలేనివని బీజేపీ మండలపార్టీ ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మండలకేంద్రంలో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుంచం శ్రీనివాస్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ అల్లవాడ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, క్రిష్ణమోహన్, అశోక్, చంద్రశేఖర్‌రెడ్డి, అభిషేక్, సత్యం, జయసింహ, నవీన్‌రెడ్డి, శ్రీనివాస్, క్రిష్ణ, నరేశ్, దామోదర్ చారి, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

మణికొండ: అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని లబ్ధిపొందాలని, అలాంటి వారు తనను సంప్రదించాలని ఎమ్మెల్యే టి. ప్రకాశ్‌గౌడ్ అన్నారు. నెక్నాంపూర్ గ్రామానికి చెందిన టి. సతీష్ ప్రసాద్ ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొందటంతో ఆయనకు మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.60వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలు అవుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఆదాయాన్ని పెంచటం, దాన్ని పేదలకు పంచటమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

రేషన్ పక్కదారి పట్టకుండా చర్యలు

రాజేంద్రనగర్: రేషన్ కార్డుదారులు తప్పనిసరిగా తమ కైవీసీని నమోదు చేసుకోవాలని సరూర్‌నగర్ ఏఎస్‌ఓ బాలసరోజ సూచించారు. ప్రజాపంపిణీ ద్వారా అందజేస్తున్న రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు సరూర్‌నగర్ సర్కిల్ -3 పరిధిలోకి వచ్చే రాజేంద్రనగర్, శేరిలింగపల్లి, ఎల్బీనగర్ (పాక్షికంగా) వచ్చే డీలర్లకు గురువారం సమావేశమై వివరాలు వెల్లడించారు. గురువారం నుంచే ఆయా రేషన్ షాపుల వద్దే కార్డులో ఉన్న లబ్ధిదారులు తమ వేలిముద్రల ద్వారా కేవైసీని నమోదు చేసే ప్రక్రియవ వేగవంతమం చేయాలన్నారు. కైవైసీపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. రేషన్ కార్డులో ఉన్న వారిలో కొందరు మరణించడం. వివాహాలు జరిగి ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పటికి వారు కార్డుల్లో యధాతథంగా సరుకులు పొందుతున్న కారణంగా కై వైసీని తప్పనిసరి చేసినట్లు తెలిపారు.

సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం

సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజు



షాద్‌నగర్: సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

షాద్‌నగర్: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించే వరకు పోరాటాన్ని ఆపేది లేదని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజు అన్నారు. గురువారం సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీ టీచర్లు పట్టణంలోని రైల్వే స్టేషన్ నుంచి తహిసీల్దార్ కార్యాలయం వరకు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తమ డిమాండ్‌ల పరిష్కారం కొరకు అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీస సాయిబాబ, బుద్దుల జంగయ్య, శ్రీను నాయక్, శ్రీదేవి, జయమ్మ, ఇందిర, మమత, నర్సమ్మ, సుమలత, విజయలక్ష్మి, సువర్ణ, రజిత, శ్రీలత, షబ్బీరాబేగం, మహేశ్వరీ, ఊర్మిళ, సుధ, మాణెమ్మ, వీరమణి, తదితరులు పాల్గొన్నారు.

లాఠీచార్జి హేయమైన చర్య: చంద్రమోహన్, దేవేందర్

చేవెళ్ల: అంగన్‌వాడీలు చేపట్టిన కలెక్టరేట్ ముట్టడిలో భాగంగా పోలీసులు లాఠీ చార్జి చేయటం హేయమైన చర్యని సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. చంద్రమోహన్, సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్‌లు అన్నారు. గురువారం అంగన్‌వాడీలపై పోలీసుల లాఠీచార్జీకి నిరసనగా ధర్నా నిర్వహించి సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్లతరబడిగా వారి సమస్యలను పరిష్కరించకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు ఉమా, స్వప్న, ప్రవీణ, కవిత, తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల: సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న అంగన్‌వాడీలు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

షాద్‌నగర్: పట్టణంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి 10గంటల వరకు పట్టణంలోని అన్ని కాలనీలతో పాటుగా ఫరూఖ్‌నగర్, నాగులపల్లి, రాసుమాళ్లగూడెం గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ట్రాన్స్‌కో పట్టణ ఏఈ వినోద్ కుమార్ తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఏర్పడే అంతరాయానికి విద్యుత్ వినియోగదారులందరు సహకరించాలని ఆయన కోరారు.

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం

సర్పంచ్ బండారి శైలజ



పుష్కరిణి వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న శైలజ, సీఐ లక్ష్మారెడ్డి, తహసీల్దార్ క్రిష్ణయ్య

చేవెళ్ల: గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుదామని, దీనికి ప్రతీ ఒక్కరి సహకారం తప్పనిసరిగా ఉండాలని చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ అన్నారు. గురువారం పంచాయతీ ఆధ్వర్యంలో 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమంలో భాగంగా వేంకటేశ్వర పుష్కరిణి వద్ద స్వచ్ఛతపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయొదన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. చేవెళ్లలో వేంకటేశ్వర స్వామి పుష్కరిణి వద్ద వినాయక నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లను సీఐ లక్ష్మారెడ్డి, సర్పంచ్, తహసీల్దార్ కిష్టయ్య, దేవస్థానం ధర్మకర్త శ్రీపాదు తదితరులు ఏర్పాట్లను చర్చించారు. 7, 9, 11వ రోజుల్లో నిమజ్జనానికి విగ్రహాలను ఎక్కువగా తరలిస్తారని దీనికి కావాల్సిన క్రేన్‌లు, లైటింగ్‌లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పుష్కరిణి చుట్టూ జాలితో ఎక్కువ మంది లోపలికి వెళ్లకుండా చర్యలు చేపట్టాలని సీఐ తెలిపారు. దేవర సమతా వెంకట్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకట్‌రెడ్డి, టేకుపల్లి శ్రీనివాస్, శ్రీకాంత్‌రెడ్డి, మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఆలయ గోపురం పనుల పరిశీలన

శంషాబాద్ రూరల్: మండలంలోని నర్కూడ శివారులో ఉన్న అమ్మపల్లి (శ్రీసీతారామచంద్రస్వామి) ఆలయ గోపురం పనులను గురువారం ఆలయ ట్రస్టు చైర్మన్‌తో కలిసి దాత పరిశీలించారు. ప్రధాన గోపురం పనుల కోసం దాత, జెడ్పీటీసీ తన్వీరాజు ముందుకు రాగా.. ఆర్కిటెక్చర్ భావనరెడ్డి సారథ్యంలో పనులు కొనసాగుతున్నాయి. పనులు తుది దశకు చేరుకోగా.. త్వరగా పూర్తి చేసేలా కృషి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు చైర్మన్ వినోద్‌కుమార్, కమిటి డైరక్టర్లు శ్రీనివాస్, కృష్ణ, అశోక్, లావణ్యవిశ్వనాథం, మాలతిచంద్రశేఖర్‌గౌడ్, సొసైటీ డైరక్టర్ శివాజీ, స్థానికులు గోపాల్, శ్రీశైలం, వినోద్‌కుమార్, జంగయ్య, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించండి

బీఎస్పీ మండల అధ్యక్షుడు వెంకటేశ్

షాబాద్: మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు మల్లే వెంకటేశ్ పేర్కొన్నారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని బోడంపహాడ్ గ్రామానికి మధ్యాహ్నం బస్సు సౌకర్యం కల్పించాలని షాద్‌నగర్ డిపో మేనేజర్ ఉషాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోడంపహాడ్ గ్రామస్తులకు మధ్యాహ్నం బస్సు సౌకర్యం లేక మహిళలు, వృద్ధులు, వ్యాపారస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు డిపో మేనేజర్ ఉషాతో తమ సమస్యను వివరించామన్నారు. బీఎస్పీ సీనియర్‌నాయకులు మున్నూరు శ్రీనివాస్ పాల్గొన్నారు.



బస్సు సౌకర్యం కల్పించాలని ఉషాకు వినతి పత్రం అందజేస్తున్న వెంకటేశ్

మృతుడి కుటుంబాన్ని ఆదుకుంటాం

పీసీసీ ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్



ఆర్థిక సాయం అందజేస్తున్న వీర్లపల్లిశంకర్

షాద్‌నగర్‌రూరల్: కిషన్‌నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త మాదెపురం ఇస్తారయ్య మృతి చెందాడని తెలుసుకొని వీర్లపల్లిశంకర్ గురువారం మృతదేహానికి పూలమాలలువేసి నివాళ్లు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం చేశారు. బొబ్బిగామ శేఖర్ కుటుంబానికి రూ. 8వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పెద్దదిక్కును కోల్పోతే ఆ కుటుంబానికి అనేక కష్టాలు ఎదురవుతాయన్నారు. ఇలాంటి సమయంలోనే ధైర్యంగా ఉండాలని ఆయన కుటుంబ సభ్యులను కోరారు. పరామర్శించిన వారిలో మల్లారెడ్డి, బుచ్చన్న, శ్రీశైలం, జోగుశివరాములు, శ్రీశైలం, రమేష్, సోమయ్య, కాశీనాథ్, యాదగిరి, అనిల్, లక్ష్మయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.